క్లుప్తంగా

పన్ను చెల్లింపులో ఐదు శాతం రాయితీ

కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని పట్టణ ప్రజలు 2022–23 సంవత్సరానికిగాను ఆస్తి పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించారని మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. 2023–24 సంవత్సరానికిగాను ఏప్రిల్ 30 వరకు పన్ను చెల్లించే వారికి ఐదు శాతం రాయితీ కల్పిస్తున్నామని చెప్పారు.

ప్రతీ మంగళవారం అన్నదానం

ఎల్‌బీనగర్: ముద్దగోని బాబయ్యగౌడ్ జ్ఞాపకార్థం త్రినేత్ర సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం బీఎన్‌రెడ్డి నగర్ చౌరస్తాలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు సుమన్‌గౌడ్ మాట్లాడుతూ, బాబయ్యగౌడ్ జ్ఞాపకార్థం ఈ రోజు నుంచి ప్రతి మంగళవారం బీఎన్‌రెడ్డినగర్ చౌరస్తాలో అన్నదానం చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో గోపాల్‌దాస్, రాము, జగన్మోహన్, గౌతమ్ పటేల్, పవన్, జానీబాయ్, ప్రకాష్, సల్మాన్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయానికి భక్తుల తాకిడి



తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని సూర్యగిరి ఎల్లమ్మ ఆలయానికి భక్తులు పోటెత్తారు. అమ్మవారికి ప్రతీయైన రోజు కావడంతో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కానుకలు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆ ఆలయ ఫౌండర్, ట్రస్ట్ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, సిబ్బంది కాశీనాథ్, పూజారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

దాడికి దారితీసిన సెటిల్‌మెంట్

మజ్లిస్ నాయకుడిపై కేసు

పహాడీషరీఫ్: సెటిల్‌మెంట్ విషయంలో నెలకొన్న వివాదంలో మజ్లిస్ నాయకుడు ఓ వ్యక్తిపై దాడి చేసిన సంఘటన బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన ప్రకారం.. షాహీన్‌నగర్ హైవే హోటల్ వద్ద వారం రోజుల క్రితం ట్రాలీ ఆటో ఢీ కొని ఓ గృహిణి మృతి చెందిన విషయం విదితమే. కాగా మృతురాలి కుటుంబానికి వాహనదారుడి నుంచి ఏదైనా సాయం అందించాలనే విషయమై పరిచయస్తుడు షేక్ అమీర్ (41) ఒకవైపు.. మరోవైపు మజ్లిస్ నాయకుడు సయ్యద్ యాహ్యాలు మధ్యవర్తిత్వం వహించారు. తనపై అసత్య ప్రచారం చేశారనే కోపంతో సోమవారం సాయంత్రం యాహ్యా కోపంతో అమీర్‌పై దాడి చేశాడు. ఈ విషయమై అమీర్ బాలాపూర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో ఉంది.

బంజారా భవన్‌కు రూ.2 కోట్లు మంజూరు

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఆమనగల్లు: పట్టణంలో బంజారా భవన్ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు బీఆర్‌ఎస్, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని జాతీయ రహదారిపై రాజీవ్ చౌరస్తా వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్‌ఎస్ మున్సిపల్ కన్వీనర్ పత్యానాయక్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. టపాసులు కాల్చారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు, కడ్తాల జెడ్పీటీసీ సభ్యులు అనురాధ, దశరథ్‌నాయక్, ఆమనగల్లు ఎంపీపీ అనిత విజయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సరిత పంతునాయక్, లచ్చిరాంనాయక్, సర్పంచ్‌లు సోన శ్రీనునాయక్, అమర్‌సింగ్, ఈశ్వర్‌నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అర్జున్‌రావు, నాయకులు శ్రీను, నిరంజన్‌గౌడ్, రామకృష్ణ, రఘు, రమేశ్, రాములుయాదవ్, ప్రశాంత్‌నాయక్, మల్లేశ్, రవీందర్‌నాయక్, కృష్ణనాయక్, సురేశ్‌నాయక్, కృష్ణవేణి పాల్గొన్నారు.

స్వప్నకు డాక్టరేట్

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన గూడూరు స్వప్నకు అప్లైడ్ స్టాటిస్టిక్స్ విభాగంలో డాక్టరేట్ లభించింది. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలోని తెలంగాణ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీసీ రవీందర్‌గుప్తా ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఫైనాన్షియల్ టైమ్ సిరీస్ డేటా ప్రిడిక్షన్ పేరుతో గణాంకాలు, ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్‌ను ఉపయోగించడం, అంచనా వేయడం లాంటి స్టాటిస్టిక్ అంశాలపై ప్రొఫెసర్ హరగోపాల్, డాక్టర్ సంపత్‌ల పర్యవేక్షణలో పరిశోధనలు పూర్తిచేశారు. తెలంగాణ వర్సిటీలో థీసిస్‌ను సమర్పించగా న్యూరల్ నెట్వర్క్ అండ్ ఫోర్ కాస్టింగ్ మెథడ్‌ను ఉపయోగించి, ఫైనాన్షియల్ టైమ్ సిరీస్ డాటాను అంచనా వేయడం అంశానికి స్వప్న డాక్టరేట్ అందుకున్నారు. ఎంపీటీసీల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి సతీమణి స్వప్న ప్రస్తుతం నగరంలోని సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

- ప్రొటోకాల్ పాటించలేదని మేయర్ పారిజాత నిరసన
- అధికారులపై కాంగ్రెస్, బీజేపీ కార్పొరేటర్ల ఆగ్రహం



నాదర్‌గుల్‌లో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితారెడ్డి

బడంగ్‌పేట్: నాదర్‌గుల్‌లో మంగళవారం మంత్రి సబితారెడ్డి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న నాదర్‌గుల్ రోడ్ల అభివృద్ధి పనులను హెచ్‌ఎండీఏ నిధులతో బాగు చేస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేస్తున్నామని వివరించారు. ఈ పనులకు సహకరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, డీఈఈ అశోక్‌రెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు నిమ్మల సునీత, ఇంద్రసేన, తోట శ్రీధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ జగడం

ప్రొటోకాల్ పాటించకుండా కొబ్బరికాయలు ఎలా కొడుతారని మేయర్ పారిజాత మంత్రిని తప్పుపట్టారు. అధికారులు అధికార పార్టీ కనుసన్నల్లోనే ఉంటూ ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. హెచ్‌ఎండీఏ నిధులను మంత్రి తీసుకువచ్చారని.. మేయర్ కోసం ఆగాల్సిన పనిలేదని బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు, నాయకులు వాదిస్తున్నారు. ఇందుకు స్పందించిన మేయర్ కార్పొరేషన్ సాధారణ నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల్లో మేం కూడా ప్రొటోకాల్ పాటించమని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ సీనియర్ నాయకుడు నిమ్మల రవికాంత్‌గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతలు కలిసే రాజకీయం చేస్తూ.. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. నాదర్‌గుల్ రోడ్డు పాడవ్వడంతో 15 ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నామని.. మంజూరైన రోడ్డు పనులు అడ్డుకోవడం ఎందుకని శంకుస్థాపనకు సహకరించామన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మేయర్ పారిజాత

పార్టీని బలోపేతం చేయండి

తుక్కుగూడ: నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ బలోపేతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి సూచించారు. బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కల్లెం శ్రీకాంత్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా అనిల్‌చారిని నియమిస్తూ నగరంలోని ఆమె నివాసంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ అందజేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యాక్రమంలో కౌన్సిలర్లు రవినాయక్, సుమన్, నాయకులు సప్పిడి రాజు, శ్యామేల్ రాజు, వెంకట్‌రాజిరెడ్డి, బుచ్చిరెడ్డి, సురేశ్, శ్రీధర్‌గౌడ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ఎలా రాశారు.?



మీర్‌పేట: జిల్లెలగూడ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థినులను గమనించిన మంత్రి సబితారెడ్డి కాన్వాయ్ ఆపి వారితో కాసేపు ముచ్చటించారు. పరీక్ష ఎలా రాశారని అడగ్గా.. బాగా రాశామని బదులిచ్చారు. శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.

శోభాయాత్రను జయప్రదం చేయండి

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



హనుమాన్ జయంతి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్‌బీనగర్: హనుమాన్ జయంతి సందర్భంగా ఈనెల 6న నిర్వహించే శోభాయాత్రను విజయవంతం చేయాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శోభయాత్ర పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నగరం మొత్తం ఎల్‌బీనగర్ వైపు చూసే విధంగా శోభాయాత్రను నిర్వహిస్తామని, ఎల్‌బీనగర్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. శోభాయాత్ర గురువారం మధ్యాహ్నం 3 గంటలకు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. సరూర్‌నగర్ స్టేడియం నుంచి వనస్థలిపురం చౌరస్తా, ఎన్‌జీఓఎస్ కాలనీ, బీఎన్‌రెడ్డినగర్ చౌరస్తా, హస్తినాపురం, సాగర్ రింగ్ రోడ్డు, బైరామల్‌గూడ, కర్మన్‌ఘాట్, చంపాపేట మీదుగా కర్మన్‌ఘాట్ ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకుంటుందన్నారు. మహిళలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతిచోట మంచినీటి బాటిళ్లు, మజ్జిగ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సుజాతానాయక్, మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, కొప్పుల విఠల్‌రెడ్డి, వజీర్ ప్రకాశ్‌గౌడ్, భవాని ప్రవీణ్, సామ తిరుమల్‌రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ల అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, చింతల రవికుమార్, వరప్రసాద్‌రెడ్డి, జక్కిడి మల్లారెడ్డి, సత్యంచారి, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణయుక్తకు బాలరత్న నంది అవార్డు

వనస్థలిపురం: విద్యా రత్న బింగి మల్లేశ్వరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లలిత కళావేదికపై నిర్వహించిన ఉగాది పురస్కారాలు–2023 కార్యక్రమంలో వనస్థలిపురానికి చెందిన డాక్టర్ గంధం శాంతకుమార్ కుమార్తె కృష్ణయుక్తను బాలరత్న నంది అవార్డుతో సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి, రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తాలు కృష్ణయుక్తకు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే కూచిపూడి నృత్యంలో ప్రతిభ కనబరుస్తున్న కుమారి కృష్ణయుక్తకు ఉజ్వల భవిష్యత్ ఉందని అన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బింగి నరేందర్‌గౌడ్, డాక్టర్ కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.



నృత్యప్రదర్శన ఇస్తున్న కృష్ణయుక్త

జనాభాకు అనుగుణంగా వసతులు

కార్పొరేటర్ సుజాతానాయక్



కార్పొరేటర్ దంపతులను సన్మానిస్తున్న హనుమాన్‌నగర్ వాసులు

హస్తినాపురం: డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రోజురోజుకూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని హనుమాన్‌నగర్ కాలనీలో బీటీ రోడ్లకు, సీసీ రోడ్లు వేసేందుకు కోటి 77 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కార్పొరేటర్ సుజాతానాయక్ దంపతులకు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సహకారంతో డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్రనాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రమౌళిచారి, సోషల్‌మీడియా ఇన్‌చార్జ్ గంధం శ్రీనివాస్, విద్యార్థి నాయకుడు రోహిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి అరెస్టుపై నిరసన



కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

మన్సూరాబాద్: పదో తరగతి పరీక్ష పత్రాల లీకేజీపై నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, ఎన్‌ఎస్‌యూఐ నేతలను అక్రమంగా అరెస్టు చేసినందుకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి భీమిడి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్‌లోని అంబేడ్కర్ విగ్రహవం వద్ద మంగళవారం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాలతో కేసీఆర్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని ప్రశ్నపత్రాల లీకేజీలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పణ్యాల జైపాల్‌రెడ్డి, అనుకిరణ్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, రాజేష్, మధుసూదన్, ఆసీఫ్‌అలీ, పవన్, ప్రభోద్ తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదిలోనే దేశ భవిష్యత్

జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్



దుస్తులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ వెంకటేశ్

తలకొండపల్లి: తరగతి గదిలోనే దేశ భవిష్యత్ నిర్మితమవుతుందని ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ అన్నారు. మండల పరిధిలోని పడకల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ ముఖ్య అతిథిగా హాజరై 410 మంది విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, ఎంపీటీసీ సభ్యుల సంఘం మండల అధ్యక్షుడు రమేశ్, కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, సర్పంచ్ లలిత, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్, మాజీ సర్పంచ్ రాములు, శ్రీశైలంగౌడ్, జగ్గారెడ్డి, దాసు, గణేష్, చెన్నయ్య, రాజు, నరేష్, జ్యోతయ్య తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ క్షమాపణ చెప్పాలి



శేఖర్‌గౌడ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత సంఘాల నేతలు

శేఖర్ గౌడ్‌పై దళిత సంఘాల నాయకుల ఫిర్యాదు

యాచారం: మాల కులస్తులను కించపర్చేలా మాట్లాడిన కాంగ్రెస్ నేత ఈసీ శేఖర్‌గౌడ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. రెండు రోజుల కింద నగర శివారులో కాంగ్రెస్ సమావేశంలో మాల కులస్తులను కులం పేరుతో కించపర్చేలా ఈసీ శేఖర్‌గౌడ్ మాట్లాడినట్లు ఆరోపించారు. ఈసీ శేఖర్‌గౌడ్ మాల కులస్తులకు వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ మంగళవారం యాచారం మండల కేంద్రంలో దళిత సంఘాల శ్రేణులు ఆందోళన చెపట్టారు. అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఈసీ శేఖర్‌గౌడ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం యాచారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేశ్, దళిత సంఘాల నాయకులు స్వరూప, శశికళ, కృష్ణ, మండలి గోపాల్, అమరేందర్, ఆనంద్, అంజయ్య, రమేష్, రాఘవేందర్, సంపత్, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దృష్టిలోప నివారణకు ‘కంటి వెలుగు’



వృద్ధులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్



మహేశ్వరం: శిబిరం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ రఘుమారెడ్డి

మేయర్ పారిజాత

బడంగ్‌పేట్: దృష్టిలోపాన్ని నివారించేందుకే ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని మేయర్ చిగురింత పారిజాత అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 30వ డివిజన్ అంబేడ్కర్ చౌరస్తాలో ఉన్న కమ్యూనిటీ హాల్‌లో కంటి వెలుగు శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మంగళవారం డిప్యూటీ మేయర్ ఇబ్రాంశేఖర్, కార్పొరేటర్ భీమిడి స్వప్నతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ దృష్టిలోపానికి కారణాలు ఎన్నో ఉన్నాయని.. అందుకు 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకుని అవసరమైన వారు కంటి అద్దాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి.జంగారెడ్డి, డానియల్, బంగారి బాబు, వైద్యులు, ఆశ వర్కర్లు, సిబ్బంది ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

మహేశ్వరం: కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రఘుమారెడ్డి అన్నారు. మంగళవారం పెండ్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి ఆయన కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సునీతానాయక్, ఎంపీడీఓ నర్సింహులు, సర్పంచ్ సంధ్యారాజేశ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు రామకృష్ణారెడ్డి, నరేశ్‌రెడ్డి, ఎండీ.షరీఫ్, హన్మంతరెడ్డి, పెంటారెడ్డి, మంత్రి రామకృష్ణ, అశోక్‌రెడ్డి, శివ, అంజయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

కడ్తాల్: మండల కేంద్రంలోని విజయ గణపతి, సరస్వతీ సహిత సీతారామచంద్ర స్వామి దేవాలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం శివాచార్య మహాస్వామి శిష్యబృందంతో పాటు, అంగడి మఠం భువనేశ్వర్ బృందం ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ దాత పి.బస్వరాజ్–రాజమణి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

తుర్కయంజాల్: అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు సీఎంఆర్‌ఎఫ్ అండగా ఉంటుందని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. మంగళవారం ఆయన మున్సిపాలిటీ పరిధి బ్రాహ్మణపల్లికి చెందిన కొంతం కృష్ణారెడ్డి, కమాటి లిఖితకు ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, మర్రి సంపతీశ్వర్‌రెడ్డి, ఏనుగు అయ్యప్ప రెడ్డి, కొంతం యాదిరెడ్డి, కందాడి కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లెప్రగతి పనుల పరిశీలన

ఆమనగల్లు: మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామంలో పల్లెప్రగతి పనులను ఎంపీడీఓ రాఘవులు పరిశీలించారు. మంగళవారం ఆయన నర్సరీ, డంపింగ్‌యార్డు, శ్మశాన వాటికలను పరిశీలించారు. అనంతరం పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హన్మాన్‌నాయక్, గ్రామ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.



నర్సరీని తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్



చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్

తలకొండపల్లి: చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోషణ పక్వాడలో భాగంగా వంటకాల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువ ఉన్న చిరుధాన్యాలు, ఆకు కూరలు, పాలు, గుడ్లు, కాయగూరలపై సీడీపీఓ ఆధ్వర్యంలో గర్భిణిలు, బాలింతలు, కిషోర్ బాలికలు, మహిళలకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ హాజరై మాట్లాడారు. చిరుధాన్యాల్లోని అధిక పోషక విలువలు చిన్నారుల ఎదుగుదలకు తోడ్పడుతాయన్నారు. సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన కూరగాయలు, ఆకుకూరలు, చిరుధాన్యాలను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, సర్పంచ్‌లు లలిత, గోపాల్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, జ్యోతయ్య, ఎంపీటీసీలు రమేష్, అంబాజీ, ఉప సర్పంచ్ అనిల్, సింగిల్‌విండో డైరెక్టర్ దేవులానాయక్, డాక్టర్ సైదమ్మ, సీడీపీఓ సక్కుబాయి, సూపర్‌వైజర్ తిరుపతమ్మ, శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి విరాళం



చెక్కు అందజేస్తున్న వరప్రసాద్‌రెడ్డి

ఆమనగల్లు: ఆమగనల్లు పట్టణంలోని హోలియా దాసరి సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొదటి విడతగా రూ.లక్ష విరాళంగా అందించారు. గత నెలలో హోలియా దాసరి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని సత్కరించారు. ఈ సందర్భంగా అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సాయం అందించాలని కోరగా రూ.3 లక్షలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆమనగల్లు పట్టణంలో మంగళవారం హోలియా దాసరి సంక్షేమ సంఘం సభ్యులకు ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి రూ.లక్ష అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్, హోలియా దాసరి సంక్షేమ సంఘం సభ్యులు రాములు, సత్యనారాయణ, సాయిలు, రాములు, యాదయ్య, లక్ష్మీనారాయణ, ఎల్లయ్య, రాజశేఖర్, వెంకటేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంజయ్య కుటుంబానికి అండగా ఉంటాం

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన సూద అంజయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని మండల కేంద్రానికి చెందిన 1995–96 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన అతని చిన్ననాటి మిత్రులు మంగళవారం పరామర్శించారు. మిత్రుడు అంజయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి వారు రూ.1.05 లక్షలు ఆర్థికసాయం అందించారు. భవిష్యత్తులో ఏ సమస్య వచ్చిన అండగా ఉంటామని ధైర్యానిచ్చారు. ఈ కార్యక్రమంలో పిప్పల వెంకటేశ్, గణేశ్‌గౌడ్, పర్వత్‌కుమార్, మూడరాజు, శేఖర్‌రెడ్డి, యాదగిరి, గాజుల వెంకటేశ్, ఉప సర్పంచ్ రామకృష్ణ, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, లియోక్లబ్ అధ్యక్షుడు రాజేశ్, శ్రీశైలం తదితరులున్నారు.



సాయం అందజేస్తున్న అంజయ్య మిత్రులు